# వృత్తుత్తి పెళ్ళి

## 1

నరేంద్ర, నాగానంద గాఢమిత్రులు. వాళ్ళిద్దరికీ జత కుదిరిందనేవారు సహాయులు కొంచెం తేడాతో వారి ఉద్దేశాలు ఒకటే నడతా ఒకటే, కొంచెం దుస్తులు అంతే,

నాగాలంద సంపాదనలోకి నడిచాడు అన్నీ అమర్చుకుంటుండగా కొన్ని పోతూవుండేవి. "కాపీ సంరక్షణార్థం అయం పటాటోపః" అని వీటిని కాపాడేందుకూ వీటికి కాపలా కాసేందుకూ ఒకనమ్మకమైన మనిషిని పెట్టాలని ఆలోచన వచ్చింది అదీచౌకగా, బాదర బందీలేకుండా చూడాలి. అలాచూస్తుండగా చంద్రి అనే అమ్మాయి బడి నుంచి వస్తూ, వాకిట్లోనిలబడి వున్నతనను చూసి నవ్వటం గమనించాడు, అనవ్వులాసిగ్నల్‌లాగా, మితాబీలాగా, ట్రైలాఫోవచ్చని చెక్కవంగినట్టు తోచింది దోస్తీచేసి పెంచి, లోపలికి పిలుస్తూ తీయగా మాట్లాడుతూ ఆశలు రేపుతూ మచ్చికచేశాడు, కాబోయే కావలామనిషి చూపులకు బాగానేవున్నది తాను చాలా మర్యాదస్తుడననీ, దయగలవాడననీ అభిప్రాయం కలిగేట్టు చేశాడు,

ఒంటరిగా కలుసుకున్నప్పుడు చాలాముద్దుచేసి ఐస్‌క్రీమ్ డ్రింకూ, బాదం పాలు అందిస్తూ, రెస్టారెంటూ, సైట్‌సీయింగ్ మ్యూజియమ్, జూ, మత్యకేంద్రం ఒక్కొక్కటీ చూపించాడు వచ్చికిస్‌మిస్ గుత్తీవండివగిలి యెర్రనిగింజలున్న దానిమ్మ పళ్లూ కొనిచ్చేవాడు నవలలూ, కథలపుస్తకాలూ, క్రైమ్ పుస్తకాలూ కొనిచ్చాడు, పార్కర్ పెన్ కొనిచ్చాడు,

మొదట్లో అభిమానించుకున్నారు తర్వాత మబ్బుల్లో విహరించారిద్దరూ. వాళ్ళ వాళ్ళ అండదండ బాగానేవున్న దని ధైర్యంగావున్నాడు నాగానంద.

ఒకసారి తను రమ్మన్న సినిమాహాలుకి మేటనీకిరాలేదు షంద్రి. ఆగబిగినైనా రాలె, విసుగేసి, టికెట్టు లభించని వారికి, తాను కొన్న రెండు టిక్కెట్లూ ఉచితంగా యిచ్చేసి. వినిటేంచుకోకండా, కలవరపాటుతో వెళ్లిపోయాడు నాగానంద.

మరోరెండుసార్లు డిజప్పాయింట్ అయి. ధైర్యంచేసి వాళ్లింటికెళ్లాడు. ఇంట్లోనూ లేదు. వీధిలోనే డైలాగులుదొర్లినై

"యెక్కడికెళ్ళిందీ?"

యేమో, చెప్పకుండా వెళ్ళిపోయింది. నిన్ను కలుసు కోటానికే వుడాయించిందనుకున్నాము, కాని రాత్రియినా తిరిగి రాలేదు.

"యెన్నాళ్లైందీ?

దాదాపు నెల అయింది. మీరిద్దరూ యేగుళ్లోనో రహస్యంగా దండలు మార్చుకుని. వేరేవుంటున్నారేమో, పానకంటో పుడ కల్లాగా మేమెందుకు వెతికిపట్టుకోవాలని గమ్మునుండి పోయాము. బాగానమ్మించి షంటావు సజ్జనుణ్ణని నిజాయితీ పరుణ్ణని చెప్పివుండాలి, నువ్వు చూస్తావుగదా అనితలిచి నేలదితీసి నెత్తికి రాచుకోలేదు. దాని వాలకం చూస్తేనే దీని ఎవడో దొరికాడనుకున్నాము. నీదగ్గరకి రాలేదన్నమాటా. అని వెటకారంగా వెక్కిరింతగా మాట్లాడారు.

"ఉత్తరం వడేయులా?"

"నీకే పడేయాలి మాకెందుకు వడేస్తుంది?"

"జాబ్‌వున్నదే,"

"టెంపరరీ జాబేగా వాళ్లు తీసేశారేమో.

"అట్లా అయినా నెలముందు నోటీసివ్వాలే,'

'ఇచ్చిందేమో. వాళ్లేయిచ్చారేమో. ప్రైవేట్‌కంపెనీ యేగా,

అందరివంకా నిశితంగా చూసి, స్వంతమనిషికోసం ఆరాటంలేదేం? అనుకుని మారుమాట లేకుండా తలొంచుకుని వెళ్లిపోయాడు నాగానంద

## 2

"నాకోవుత్తరం పడేస్తే వచ్చి తీసికెళ్ళేవాడిని చంద్రీ పోనీ నువ్వే వచ్చేయచ్చుగా. ఇల్లు కనిపెట్టివుండటానికి యెలాగో నిన్ను తేవాలనే ఆలోచనలోనే వున్నా." అని హాస్యాలాడుతున్నాడు నాగానంద. సోఫాలో వాలివున్నాడు. నవ్వుతున్నాడు కాళ్లాడిస్తున్నాడు.

మీరు తేగలిగితే యింటిక్కావిలి వుండేదాన్నె మీరు తీసికెళ్ళాలని ఆలోచిస్తున్నా మావాళ్ళు పంపరు పెళ్లిజరిగి తీరాల్సిందే అనేస్థితిలో వున్నారు నాసంగతి తెలిసిపోయింది మావాళ్ళకి అన్నది నవ్వుతూనే,

పోనీమనిషిని పట్టుకుని బలవంతంగా చేయకపోయారూ?

అట్లా అయినా బలవంతపు బ్రాహ్మణార్దాని కూడా ఖర్చులు మీరే పెట్టుకోవాల్సివచ్చేది. మావాళ్ళేమీ తక్కువ

తినలేదు. మీరుగడుగ్గాయి అయితే మావాళ్ళు రాలుగాయిలు, యింకా నవ్వింది చంద్రి.

వారిద్దరూ యిప్పుడు వేరే వూళ్ళోవున్నారు. నాగానంద చంద్రిని మళ్ళా టెంపరరీ జాబ్‌లో యిరికించాడు. తాను చిట్‌ఫండ్ నడిపేవారికి సాయంగావున్నాడు. కొంతసేపు మందులషాపులో కూచుని అమ్మకం చేస్తాడు, చాలావరకు తన ఆలోచనలను అమలులో పెట్టాడు. స్పేర్‌టైమ్‌లో కూడా జాబ్ చేసే ఛాన్సులు కొడుతూవుంటాడు. మెల్లిగా ఫర్మ్ ఫీల్డ్‌వారితో దోస్తీ చేస్తున్నాడు అందమైన యిల్లుపట్టాడు. మోడరన్ ఫర్నిచర్ టి. వి. గీసర్ కుకర్, వాషింగ్‌మెషీన్, సీలింగ్‌ఫాన్, స్టెయిన్‌లెస్‌స్టీల్ వంటసామాను కాస్తో, డైనింగ్‌టేబిల్, ఫ్రిజ్, ఒక్కొక్కటే వాయిదాల పద్ధతిమీద, ఇన్సూరెన్సు మీద వచ్చే వడ్డీతోనూ మెల్లిగా సమకూర్చాడు, ఫ్రెండ్సుకేమీ లోటులేదుగానీ గాడమిత్రుడు నరేంద్ర అంతనేలేదు. నార్తాఫ్రికాలో యేదో మేనేజర్‌గానో సేల్సుమాన్‌గానో వున్నాడని తెలిసింది అడ్రస్ తెలియదు.

చంద్రిని యెలా పట్టాడంటే, ఒక సర్కస్‌డేరా గేట్‌కీపర్‌గా నిలబడి టికెట్సు కలెక్టచేస్తుండగా పట్టాడు. సర్కస్ చూడటానికే వెళ్లాడు చంద్రిని చూచాడు. సర్కస్‌ప్రొప్రైటర్ మేనేజర్లతో మాట్లాడి, విడిపించి తెచ్చేశాడు, వారికిప్పుడిద్దరు పిల్లలు నర్సరీనించి, ప్రాథమిక పాఠశాలలోకి వెళ్లారు. తమది అనుకూల దాంపత్యాంగదా, క్రైసిస్ రాదనుకున్నారు. కాని రానే వచ్చింది.

నాగానందంతో పని వుండి వచ్చిన మిత్రులకి యింట్లో కొత్తమనిషి కనిపించాడు. అడిగారు.

"యెవరాయన?"

రాజస్వాలకుడు ఇవ్వని అధికారం గూడా చెలాయిస్తాడు, యేదో చంద్రిసోదరుడని, నొచ్చుకుంటుందని వాళ్ళిపోతార్లే అని చూస్తున్నా. పిల్లల్ని పాడుచేసేట్టున్నారు. అని విచారము నవ్వు కలిపాడు.

తెలివిగలవాడివేగా వంపివేయలేవూ. ఇది సిటీ అయిపోయె. ఒకఫామిలీకి సరిపోయె ఆదాయం, టుఫామిలీస్‌కి సరిపెట్టగలమా? మాఆదాయం మాకు హానిహానిగా కరిపోతుంది. నామిసెస్ ఫిల్మ్‌ఫీల్డులో దూరి ఎక్స్‌ట్రాగా ఛాన్స తెచ్చుకోవాలని చూస్తున్నది. ఫ్రెండ్సున్నారుట అదిడేంజర్ మరో మార్గం చూచుకొమ్మని వుచితంగా సలహాయిచ్చా.

యేం? అంటుందమాయిక్కగా, ఆఫీల్డు నిషాయిస్తుంది నీతి నియమం అనేపదాలుమరిచి పోవాలి పోటీపడటం నేర్వాలి అని తెలియజెప్పా అని నవ్వాడు మిత్రుడు.

కిచెన్‌లోవున్న చంద్రికి గాలివాటానికీ, తలుపులు తీసే వుండటంవల్లా యీడైలాగులు చెవిలో దూరాయి ఇంకావిన్నది

మీది వుత్తుత్తి పెళ్లిగదా పైగా చంద్రిని ఆపదల్లో కాపాడటంపోయి, విరగడైందనుకున్నారు చెప్పకుండాపోతే వెతకనన్నా వెతకలేదు నేనే అవని అందుకున్నా వాళ్ల వాళ్లు రారసు

కున్నా అదిపొరపాటే వాళ్లమాటలు వింటుంటే హక్కు ప్రకటి స్తున్నాదని అర్ధమైంది మల్యాడొకటున్నదిగా జాబ్‌వేస్తున్నది ఖర్చులు దానివెనని చూస్తున్నా, పిల్లల్ని లాక్కుని దాన్ని వంపేయాలి కోర్టుకెక్కటానికి డబ్బులేకుండా చూడాలి మధ్యలో అడ్వొకెట్ కెందుకు చెందాలీ నాసంపాదనా అని పెద్దగా నవ్వు తున్నాడు నాగానంద.

కులభేదమున్నదిగదా ఆచారులువేరు పుత్తుతి కోడల్ని గదా నన్నేమి చేయగలరు అనుకున్నది చంద్రి సిటీచూసిఁ బాబా దర్శనం చేసుకుని, స్టూడియోచూసి- షూటింగ్ చూసి వెళ్దామని దిగబడ్డారు నాగానంద రక్తబంధువులు సిటీచాలా ఆకర్షవంతంగావున్నది జాబ్సు గూడా యిజీగానే వచ్చేట్టు న్నాయి ఇక్కడే నివసిస్తుంటే జర్మనీ రష్యా అమెరికా లండన్ వెళ్లె అవకాశాలు వస్తాయి సినిమాగా వేషం సంపాయించవచ్చు ఇంతదూరం వచ్చి వట్టి చేతులతో పోతేయెట్లా? అని ప్రియుణం అబదం వ'సాదం నిబద్ధిజేశారు బంధువులు వాళ్లమధ్యా డైలా గులు దొర్లిపై. లేని చనువు తీసుకుని బాంధవ్యం వెల్లడించారు. పరస్మాడారు పూసుకుతిరిగారు మొత్తని మనిషే చంద్రి అని తలచారు. దాష్టికం గూడా చేశారు.

అత్తగారు భ్రమరమ్మ విడ్డూరపడింది.

యెవరితో చెప్పకుండా చెందకుండా అట్లాచేసుకున్నారేం? అదేం పెళ్లి? అనిదవడనొక్కుకున్నది.

అదీ పెళ్లేనేడీ ఉత్తుత్తి పెళ్లిదానిపేరు అధికారముండదు లావుండదు. బాంధవ్యముంటుంది. ఇప్పుడదొకరకం పెళ్లి

వ్యాప్తిలో కొచ్చింది, అంటు వ్యాధిలాగా. అన్నది చంద్రి.

మాతో మాట మాత్రం చెప్పలేదు. ఇంట్లా చంద్రినా మీద భ్రమపెంచుకున్నది, నావెంటబడి తిరుగుతున్నదని చేపితే లక్షణంగా పెళ్లి చేసేవాళ్లల అన్నది పెద్దాడబడుచు భద్రమ్మ.

మీరలా లక్షణంగా చేస్తారనే నాగానందంగారు మీకు తెలియ నివ్వలేదు. ఇలాటి పెళ్లిచేసుకోవాలలే ప్లాను వేసిబెగ్గారు చిన్నపొరపాటు జరిగింది. నిజమైన పెళ్ళి కాదుగదా మాది పుత్తుత్తి పెళ్ళిగదా, మీకు నానెత్తినెక్కే అధికారంలేదు. చంద్రికే లేదు అటువంటి అధికారం. దయగలవాడిని గనక జాబ్ చూపించి నీభుక్తి ముక్తి నువ్వు చూసుకోమన్నాను నేను అండచండగా వుండి, వోఒర్డుకొస్తూ వుంటాను. అడదానికి సంతానం కలగకపోతే హిస్టీరియా వస్తుంది, చంద్రి అట్టి జబ్బుకి గురికాకుండా కాపాడాను. మీరు మీసంగతులు మీరే చూసుకోవాలి అని కుండవగల కొట్టినట్టు చెప్పాల్సింది మీ వాళ్లతో శరం శాత్యం సమాచతేక్ అని పామెత చంద్రి వకావక నవ్వింది. యేమీలాభంలేనట్లు తోచింది వారిద్దరికీ.

బావగారు యోగానందం చంద్రిపెళ్ళె వాను చూశాడు. దానిలో నేనురావచ్చా? నేను హాస్పటల్‌కి వెళ్లాలి యెది మంచిహాస్పటల్లో తెలియదు. నువ్వు చెవ్పా. వెళ్ళి చెకప్ చేయించుకోవాలి. టాలావ్యాధులు శాన్నాళ్ళనించీ నన్ను పట్టి పీడిస్తున్నాయి. ముఖ్యంగా హెర్నియా. ఆపరేషన్ చేయించుకోవాలన్నాడు వూవూరి వైద్యుడు వాడు భూతవైద్యం చేస్తాడు భూతాన్ని వదలగొడతాడుగాని, హెర్నియాని తొలగించలేడు అన్నాడు.

నేను దానిలో వెళ్లానికి డబ్బు కడతానండీ పిల్లలు స్కూల్‌బస్‌లో వెళ్తారు చూడండీ అలాగన్న మాట మీరు టాక్సీ మాట్లాడుకుని వెళ్ళండి డ్రైవర్లు తెలివిగల వారే బాగాచదువు కున్నవాడే, జాబ్స్ అందక, అందేదాకా, డ్రైవింగ్‌లైసెన్సు వ్యర్థంచేయుట మెందుకని టాక్సీ అద్దెకుతెచ్చుకుని నడుపు తున్నారు మంచిహాస్పటల్‌కి తీసికెళ్లు అంటే తీసికెళ్తాడు లేదా ప్రైవెట్ ప్రాక్టీషనర్సు తెలుసు వారికి సిటీ అంతా కొట్టిన పిండిల జాబ్‌కోసం తిరుగుతారు గదండీ, అని వాన్లోదూరి వెళ్లి పోయింది.

వాన్లోవున్న కోవర్కింగ్‌వుమెన్ అడిగారు.

అలా ఆవేశంగా వున్నావేం చంద్రి! మొహం జేవురిం చింది?

యేమంటాడాయనా? యేమౌతాము? అనిసరాగమాడారు

యేమంటాము బావగారూ? తనతమ్ముడితో ఫ్లర్ట్ చేసినట్టే తనతోనూ ఫ్లర్ట్‌చేయుమని సూచిస్తున్నాడు నాకిప్పుడు వం ధొమ్మిదేడుకాదుగా నాల్గోపడిలో పడ్డా త్వరగానే గ్రహించా పుత్తుత్తి పెళ్ళి చేసుకున్నానని హేళన వీడిక్కడేపాతుకుపోతే వీడివని మరొక ఆడది పడుతుంది అని నవ్వింది చంద్రి, సహవుద్యోగినులూ నెట్టుతూ మోచేత్తో పొడుస్తూ వీపుమీద చరుస్తూ నవ్వారు

నాగానంద్! వెనుకనించి పిలుపు పరిచితమైనగొంతు నాగానంద్ కెవరున్నా తిరిగి చూశాడు అది రైల్వేస్టేషన్. మంచి

జీతమిచ్చే టెంపొరరీ జాబ్‌కి నా గా నం ద దరఖాస్తుపడే స్తే ఇంటర్వ్యూకిరమ్మన్నారు వస్తే రైలుఖర్చులిస్తారుట. రైలు లేటు అని అనౌన్స్ చేశారు. నిలబడి వెయిట్ చేస్తున్నాడు చేతులో చిన్నసూట్‌కేస్.

నరేంద్రజనాన్ని త్రొలగించుకుంటూ వడివడిగా వచ్చి కౌగలించుకున్నాడు. అందంగా హుషారుగా వున్నాడు. మంచి దుస్తులూ. వెలిగిపోతున్న మొహం.

నాగా! యెన్నాళ్ళకి కలుసుకున్నాము. నిన్ను కలుసుకోవాలని ట్రైచేసినప్పుడల్లా నువ్వు వూళ్లోలేవని తెలిసి నిరాశతో వెళ్లిపోయాను. బాగున్నావా? ఫామిలీయేర్పడిందా? మంచి అమ్మాయినే హుక్ చేసినట్టున్నావే నీమొహాన విచారరేఖలు లేవు. అని హాస్యమాడాడు. అలావెళ్లి డ్రింక్ తాగుదాంరా. నాలగేజ్ వెయిటింగ్ రూమ్‌లో ఉన్నది. స్వంతవూరు వెళ్ళి రావాలని, ఆఫ్రికానించివచ్చేశా ట్రెయిన్ లేటు అని అనౌన్స్ చేస్తే వెయిటింగ్ రూమ్‌లో లగేజ్ పెట్టించా వాకిట్లోకి వస్తే వెళ్తూ నువ్వు కనిపించావు కేకవేస్తే జనం రొదలో నాకేక విన పడలేదేమో జనంలో కలిసి పోయావు కూలీతో చెప్పి పరుగెత్తు కొచ్చా. అని ఆయాస పట్టాడు,

వారిద్దరు ముచ్చటలాడు కుంటూ, డ్రింకుతాగి ప్రతీక్ష చేస్తుండగా రైలుప్లాట్ ఫామ్ మీదకి వచ్చేసింది.

నరేంద్ర వెళ్ళి కూలీసామాను తెచ్చాడు. వీళ్లిద్దరూ పెట్టెలోకెక్కారు. బెర్త్‌చూసుకుని కూలీనిపంపేసి కూచున్నారు, పెట్టెలో తెలుగు మొహాలు కంటబలేదు,

సద్దుకుని మేనులు వాల్చారు వీరియుద్దరింది కిందిబెర్తైనే

నీకేం ఫామిలీ యెర్పడలేదాః ప్రీడమ్ కాపాడుకు న్నావాః నాకది చాతకాలేదు. ఇంటి కావికీకీ, నమ్మకనిబెట్టి వుండేందుకూ, జీతంనాతం అడగని మనిషి అందగానే, కాళ్ళ కాడికొచ్చిన బేరం కాశిబోయినా రాదని చూశాఫామిలీ అదే యేర్పడింది. ఆమే పెంచుకుంటుంది మనం తోడునీడగా వుండ టమే. అని నవ్వుతూ అన్నాడు.

రైలు కుదిలింపులయుబద్ధమైంది. లైటు వెలిగింది ఫాన్ తిరిగింది,

మిత్రుడు నరేంద్ర నాగానందుని నవ్వుతో సృతికలి పాడు వత్తిగిలిపడుకున్నాడు.

ప్రీడమ్ యేమెూ కోల్పోతువుండగా మళ్ళావలెసి వట్టా మిత్రమా నాలేడీతా మారీడ్ వుమన్ వాళ్ళాయన బిజినెస్‌మాన్ వ్యాపారవేత్త వ్యాపారం నిమిత్తం తిరుగుతూ వుంటాడు. లేడీ లేడీకళ్లుశివ్వుతూ చెంగు చెంగున గెంతుతూ నాబసకొచ్చేది. దగ్గరేవారి బస ఆమె స్వీట్ అండ్ హాట్, చిట్ చాట్ అనే షాపు, అదే వ్యాపారం రన్ చేస్తున్నది,

చిక్కిపోతున్నారు మీవాళ్ళకు దూరమైనారు. ముద్దుగా చూసే స్త్రీ లేక యిలాకావటంకాగాలేదు అని ముద్దుగా చూడ టం ముద్దులు పెట్టటం సాగించింది

ఇద్దరూ బిజినెస్‌లో దిట్టలే కానియేదో కొరత, వాళ్లాయనా పెండ్లిగా ఆపేక్షగా వున్నాడు మనదేశీయులే బక్కగా పీలగా

పొట్టిగావున్నా మంచికల్చర్ వున్నదనిచూపాడు, అప్పు డప్పుడు భోజనానికీ, పూజ అనీ, వత్రిమనీ ఆహ్వానించేవారు నాసంగతి యేమొాతునకేదో చూసుకోకండా ట్రాప్‌లోకినడి నడిచా మిత్రమా, కళ్లు తెరుపుడు వడేప్పటికి, సంతు పొందటం గూడా బిజినెస్‌లో భాగమేనని వారి ఐడియా అని తెలిసింది పెట్టుబడిపెట్టి వ్యాపారం రన్ చేశారన్నమాట లేడీతాకి అప్పు డప్పుడు వాల్యువబుల్ ప్రెజెంట్స్ యిచ్చానసుకో. కాని లేడివే గడపరేనని అర్ధమైంది యెలాగంటే నావంతు వచ్చే పిత్రారి తం అమ్మి రొఖ్కం చేసి ఆఫ్రికాలో బాంకులో వేయాలిట నేను మంచి వ్యాపారం పెట్టిస్తుందట నాచేత పిల్లలు పెద్దయాక ఆవ్యాపారం రన్ చేసుకుంటారుట లేడీతా ఆమె శాస్త్రీయమైన భర్తపిల్లలకి అండదండగా వుండి వ్యాపారం రన్ చేయిస్తారట అని పెద్దగా నవ్వసాగాడు

నాగానందము నవ్వాడు అంటే నీకు వుత్తుత్తి పెళ్లికూడా కాలేదన్నమాట యేర్పడినపామిలీ వ్యాపార వేత్తదే, వ్యాపా రము ఆమెదే గార్డియన్స్ అన్నమాట బాగానేవున్నది అది కరకంలైఫ్ అదియెంజాయ్ చేసినట్టున్నానే స్వంతవూరు వెళ్తు న్నది రొక్కంచేయటానికెనా? అని హాస్యమాడాడు నాగానంద

కాదు కాదు అక్కడే సత్యం బైటబడింది మిత్రమా ట్రూత్ హాజెహబిట్ టు సర్ఫేస్. నాకు పిత్రార్జితం లేదు. నాబురారి నారెక్కలే నాకాధారం పిల్లల్నికనే బిజినెస్ నువేకని

పెట్టావు రన్ చేసుకున్నావు నీ బిజినెస్ నువే చూసుకో. లా ప్రకారం నన్నేం చేయలేవు నీకే సమాజంలో స్టేటస్ పోతుంది. నేను కటకటాల వెనక్కు పోవటానికి సిద్ధం, రెక్కలు ముక్కలు చేసుకోటం యెక్కడైతేనేమిటి? ఒకచోట అవమానమూ మరొక చోట బహుమాన మాన? అని మొహం మీద గుద్దినట్టు చెప్పేవ్వటికి. భోజనానికి. పూజలకి ఆహ్వానాలు బంద్ అయినాయి లేడీతా తన ప్రైవేట్ యెంటప్రైజెస్ అనే బిజినెస్ ఆపేసింది, అని యింకానవ్వసాగాడు నరేంద్ర,

ఆమెరికాలో జాబ్ వచ్చింది నాగా. అందర్నీ చూసి పోదామని మనవూరువెళ్తున్నా అన్నాడు రైలు లయబద్ధంగా చప్పుడు చేస్తూ చీకట్లో దూసుకు పోతున్నది,

/o/o/